సమావేశము - II
వాల్యూము - II
నెం. 2

వెల : రూ. 4-00
7 నవంబర్, 2014
శుక్రవారము,
(శక సం. 1936,
కార్తీకం - 16)

# తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

## అధికార నివేదిక

విషయ సూచిక


| | | | |
|---|---|---|---|
| 1. | సభా కార్యక్రమము | ... | 01 |
| 2. | నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానాలు | ... | 01 |
| 3. | సభా కార్యక్రమము | ... | 02 |
| 4. | ప్రభుత్వ తీర్మానము : తెలుగుదేశం పార్టీ శాసన సభ్యుల సస్పెన్షన్ గురించి | ... | 06 |
| 5. | సభా సమక్షంలో ఉంచబడిన పత్రాలు | ... | 07 |
| 6. | సభా సమక్షంలో పెట్టిన పత్రం | ... | 07 |
| 7. | సభా కార్యక్రమము | ... | 07 |
| 8. | 2014-2015 సంవత్సరానికి వార్షిక ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్)పై - చర్చ (మొదటిరోజు) | ... | 11 |

# తెలంగాణ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ ఎస్. మధుసూధనాచారి |
| ఉప సభాపతి | : | శ్రీమతి పద్మా దేవేందర్ రెడ్డి |
| కార్యదర్శి | : | డా. ఎస్. రాజ సదారామ్ |
| ఉప కార్యదర్శులు | : | డా.వి. నరసింహాచార్యులు |
| | | శ్రీమతి టి. సుశీల |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ టి.బి. జయచందర్ |
| | | శ్రీ ఎస్. దుర్గా ప్రసాద్ |
| | | శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి |
| | | శ్రీమతి ఎ. చంద్రభాగ |
| | | శ్రీమతి వి. ఎస్. ప్రసన్న కుమారి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ పి. శ్రీనివాస్ |

# తెలంగాణ శాసనసభ చర్చలు

## అధికార నివేదిక

## (రెండవ సమావేశము – రెండవ రోజు)

## శుక్ర వారము, నవంబరు 7, 2014

(సభ ఉ. గం. 10.00 లకు ప్రారంభమైనది)

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

### సభా కార్యక్రమము

(సభ ప్రారంభమైన వెంటనే తెలుగుదేశం పార్టీకి చెందిన శాసనసభ్యులు తమ తమ స్థానాలలో లేచి నిలబడి "రైతులను అవమానించిన పోచారంను వెంటనే బర్తరఫ్ చేయాలి" అన్న ప్లకార్డులను ప్రదర్శించారు)

మిస్టర్ స్పీకర్ : దయచేసి కూర్చోండి. సభా కార్యక్రమాన్ని సజావుగా జరపడానికి సహకరించండి. బిజినెస్‌ను కంప్లీట్ చేసుకోవాలని మనం నిర్ణయం తీసుకున్నాం. సహకరించండి. మొదటి రోజే ప్రశ్నోత్తరాల సమయంలో ఈ విధంగా చేయడం మంచి పద్ధతి కాదు.

శ్రీ టి. జీవన్ రెడ్డి (జగిత్యాల) (మైక్ లేకుండా) : రాష్ట్రంలో ప్రభుత్వ పరిపాలన ఉందా? పేపర్లు తీయండి. మీ కళ్లకు కనబడుతుంది.

మిస్టర్ స్పీకర్ : మీరు వేరే పద్ధతిలో రండి.

శ్రీ కె. చంద్రశేఖర రావు (ముఖ్యమంత్రి): అధ్యక్షా, నిన్న తమరి అధ్యక్షతన జరిగిన బిఏసి సమావేశంలో మేము చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. అన్ని అంశాలను సంపూర్ణంగా చర్చించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. we are quite liberal. పది రోజులు, ఆరు రోజులు, మూడు రోజులు అని కాదు. 30-40 రోజులైనా కూర్చోవడానికి సిద్ధంగా ఉన్నాము. We are ready to discuss this issue also. వాళ్లకన్నా concern మాకు ఎక్కువగా ఉంది. ఈ విషయమై వారిని వేరే రూపంలో రమ్మనండి.

మిస్టర్ స్పీకర్ : మీరు వేరే రూపంలో రండి. బిఏసిలో నిర్ణయించిన మేరకు క్వశ్చన్ అవర్‌ని మనం సజావుగా జరుపుకుందాం. Now, question hour.

శ్రీ ఏ. రేవంత్ రెడ్డి (కొడంగల్) (మైక్ లేకుండా) : మాకు ఒక అవకాశం ఇవ్వండి.

శ్రీ కె. చంద్రశేఖర రావు : ఈ రకంగా ప్రవర్తిస్తామంటే ఇంక సభ్యుల ఇష్టం.

శ్రీ ఆర్. వెంకట్ రెడ్డి (పాలేర్) (మైక్ లేకుండా) : ఒక్క నిమిషం అధ్యక్షా.

శ్రీ కె. చంద్రశేఖర రావు : స్పీకర్ సార్ ప్రభుత్వం చర్చకు సిద్ధంగా ఉందని చాలా స్పష్టంగా చెప్పిన తరువాత కూడా ఈ విధంగా చేయడం తప్పు. ఇదే పద్ధతి అనుకుంటే వాళ్ల ఇష్టం.

(అంతరాయం)

### నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానాలు

మిస్టర్ స్పీకర్ : క్వశ్చన్ నెం. 404

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మధ్య విద్యుత్ పంపిణీ

404– సర్వశ్రీ ఏనుగు రవీందర్ రెడ్డి (ఎల్లారెడ్డి), కొప్పుల ఈశ్వర్ (ధర్మపురి), వెంకటరావ్ జలగం (కొత్తగూడెం), బానోత్ శంకర్ నాయక్ (మహబూబాబాద్), దాస్యం వినయ్ భాస్కర్ (వరంగల్ వెస్ట్), సోలిపేట రామలింగారెడ్డి (దుబ్బాక), శ్రీనివాస్ గౌడ్, వి. (మహబూబ్ నగర్), ఆల్లా వెంకటేశ్వర్ రెడ్డి (దేవరకద్ర), గాదరి కిషోర్ కుమార్ (తుంగతుర్తి), కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి (మునుగోడు), బానోత్ మదన్‌లాల్ (వైరా):– ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(ఎ) ఏ.పి. పునఃవ్యవస్థీకరణ చట్టంలో ఉద్దేశించిన విద్యుత్ వాటా సూత్రాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పూర్తిగా ఉల్లంఘించిన

కారణంగా తెలంగాణ రాష్ట్రానికి అధిక నష్టం వాటిల్లిందన్న విషయం వాస్తవమేనా;

(బి) క్రిష్ణపట్నం, వైజాగ్ హిందుజా పవర్ ప్లాంట్, దిగువ సీలేరు జల విద్యుత్ ప్రాజెక్ట్‌లో తెలంగాణకు ఉన్న న్యాయమైన వాటా ఎంత;

(సి) అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

ముఖ్యమంత్రి (శ్రీ కె. చంద్రశేఖర్ రావు):- (ఎ) అవునండీ.

(బి) తెలంగాణ రాష్ట్ర న్యాయమైన వాటా ఈ క్రింది విధంగా ఉంది.

| వరుస సంఖ్య | ప్రాజెక్టు పేరు | స్థాపిత సామర్థ్యం మెగవాట్లలో (ఎండబ్ల్యు) | 8-5-2014 తేదీగల ఇంధన శాఖ ఎం.ఎస్.నెం. 20 జి. ఓ. ప్రకారం 53.89 శాతం చొప్పున తెలంగాణ వాటా |
|---|---|---|---|
| 1. | క్రిష్ణపట్నం థర్మల్ విద్యుత్ స్టేషన్ | 1600 (2x800) | 862.24 |
| 2. | హిందూజ జాతీయ కార్పోరేషన్ లిమిటెడ్ | 1040 (2x500) | 560.5 |
| 3. | సీలేరు బేసిన్ కాంప్లెక్స్ | 725 | 390.7 |

(సి) ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్య :

సదరన్ రీజినల లోడ్ డిస్పాచ్ సెంటర్ (ఎస్.ఆర్.ఎల్.డి.సి) కేంద్ర విద్యుత్ సంస్థ (సి ఇ ఏ) అధ్యక్షునితో కూడిన ఉన్నత స్థాయి సంఘం అప్పటి ఆంధ్రప్రదేశ్ విద్యుత్ రెగ్యులేటరీ సంఘం సమక్షంలో ఈ విషయాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తావించింది.

పి.పి.ఏ.లను గౌరవించి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి నిర్ణీత విద్యుత్‌ను ఇవ్వవలసిదిగా వారందరు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని ఆదేశించారు.

ఈ ఏజెన్సీలు ఇచ్చిన సలహాకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్పందించనందున, రాష్ట్ర ప్రభుత్వం న్యాయస్థానాన్ని ఆశ్రయించే విషయాన్ని కూడా పరిశీలిస్తున్నది.

(ఈ సందర్భంగా తెలుగుదేశం, కాంగ్రెస్ పార్టీకి చెందిన శాసనసభ్యులు పోడియం వద్దకు వచ్చి సభకు అంతరాయం కలిగించారు)

మిస్టర్ స్పీకర్ : ముఖ్యమంత్రి గారు ఇప్పుడే చెప్పారు.

(ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీకి చెందిన శాసనసభ్యులు "ఆత్మహత్యల నుండి తెలంగాణా రైతాంగాన్ని కాపాడండి" అంటూ అంతరాయం కలిగించారు)

(Continued interruptions)

MR. SPEAKER: The House is adjourned for ten minutes.

(The House then adjourned at 10.08 AM)

10.30 ఉ. (స్వల్ప విరామానంతరం సభ తిరిగి 10.35 నిమిషాలకు సమావేశమైనది. గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

## సభా కార్యక్రమము

మిస్టర్ స్పీకర్: ఏనుగు రవీందర్ రెడ్డి గారూ.

శ్రీ ఏనుగు రవీందర్‌రెడ్డి: అధ్యక్షా, మీ ద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారిని దయచేసి సభకు తెలియజేయాలని కోరుతున్నాను...........

(తెలుగుదేశం పార్టీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సభ్యులు ప్లకార్డులు చేతబూని నినాదాలు చేస్తూ పోడియం దగ్గరికి వచ్చారు)

(తెలుగుదేశం పార్టీ సభ్యులు " రైతులను అవమానపరచిన పోచారం శ్రీనివాసరెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలి, ఆత్మహత్యలన్నీ ప్రభుత్వ హత్యలే" అనే ప్లకార్డులు ప్రదర్శిస్తూ నినాదాలు చేయసాగారు)

(కాంగ్రెస్ పార్టీ సభ్యులు "ఆత్మహత్యల నుండి తెలంగాణ ప్రజలను కాపాడండి చీకటి నుంచి తెలంగాణను కాపాడండి" అనే ప్లకార్డులను ప్రదర్శిస్తూ నినాదాలు చేయసాగారు)

మిస్టర్ స్పీకర్: దయచేసి సభా సంప్రదాయాలను గౌరవించండి. ముఖ్యమంత్రిగారు సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారు.

(నినాదాల కొనసాగింపు)

MR.SPEAKER: The House is adjourned for 10 minutes.

(The House then adjourned for 15 minutes at 10.38A.M)

11.15 ఉ. (సభ తిరిగి ఉ. 11-15 ని. లకు ప్రారంభమైనది. సభాపతి స్థానంలో గౌ. స్పీకరుగారు వున్నారు)

కాంగ్రెసు శాసనసభ్యులు, టిడిపి శాసనసభ్యులు, బిజెపి శాసనసభ్యులు పోడియం వద్దకు వెళ్లి, రైతు కుటుంబాలను

అవమానపరచిన పోచారం శ్రీనివాసరెడ్డిగారిని వెంటనే సస్పెండు చేయాలి, బర్తరఫ్ చేయాలి అంటూ నినాదాలు చేశారు .

శ్రీ టి. హరీష్‌రావు (శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి):- ప్రతిపక్ష నాయకులు వున్నారు . బిఏసి లో స్పష్టంగా చెప్పడం జరిగింది . ఈ విధంగా అడ్డుకోకూడదు.

(అంతరాయం)

(వెంటనే ఎడ్జరన్‌మెంటు మోషన్‌ను చర్చకు చేపట్టాలి. రైతు వ్యతిరేక ప్రభుత్వం నశించాలి. ఇదేమి రాజ్యం .....ఆత్మహత్యల రాజ్యం ........ వాయిదా తీర్మానాన్ని వెంటనే ప్రవేశపెట్టాలి.)

శ్రీ ఎర్రబెల్లి దయాకరరావు (పాలకుర్తి):- అధ్యక్షా, ........

శ్రీ టి. హరీష్‌రావు:- సభ్యులను కూర్చోమనండి.

శ్రీ ఎ . రేవంత్‌రెడ్డి:- శాసనసభ వ్యవహారాల మంత్రి సభను నడుపుతున్నారా?

శ్రీ కె.జానారెడ్డి (నాగార్జునసాగర్):- మా సభ్యులు ఎడ్జర్న్‌మెంటు మోషన్ ఇచ్చారు . ప్రశ్నలు జరుగకూడదని మా ఉద్దేశ్యం కాదు. సభ సవ్యంగా జరగాలన్నదే మా ఉద్దేశ్యం. ఈ ఆత్మహత్యల విషయం ఏదైతే వుందో ఇది చాలా గంభీరంగా వుంది. రైతుల ఆత్మహత్యలు, ఎలక్ట్రిసిటి ఈ రెండు అంశాలను కలుపుకొని ఒకేసారి చర్చచేస్తే బాగా వుంటుంది. ఎడ్జర్న్‌మెంటు మోషన్ గురించి అడిగాము . నిన్న బి.ఎ.సి.లో కూడా చర్చించాము. ఒక వేళ ప్రశ్నోత్తరాల సమయం కొనసాగాలంటే, ........ అత్యంత ప్రాముఖ్యం కలిగిన విషయం వుంటే, చర్చకు ఎలా చేస్తామని మనం ఆలోచించిన విషయం . ఇది దృష్టిలో పెట్టుకుని, ఎడ్జర్న్‌మెంటు మోషన్‌ను మీరు వేరే విధంగా కన్వర్టుచేసి అయినా చర్చను మొదలు పెట్టండి. వారి వాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాను . దోషులను వెంటనే ఐడెంటిఫై చేసి, అరెస్టు చేయడానికి ప్రభుత్వం చర్య తీసుకోవాలని నేను సభ ద్వా రా విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ టి. హరీష్‌రావు:- నేను ప్రతిపక్ష ఆయకునితో ఏకీభవిస్తున్నాను అధ్యక్షా. ప్రభుత్వం చెపడానికి సిద్ధంగా వుంది. మా ప్రభుత్వం కూడా రైతుల విషయంలో కరెంటు విషయంలో చర్చించాలనే ఉంది. సభ్యులను కూర్చోమని చెప్పండి. 11.30 అవుతున్నది. అకాశం తీసుకోండి. బడ్జెట్ మీద, ఏ అంశం పైనైనా మాట్లాడండి? ఏ సబ్జెక్టు అయినా మాట్లాడండి. రైతుల సమస్యలు మీ వారు తేవనెత్తే సమస్యలు చెప్పండి. ప్రభుత్వం సమాధానాలు చెప్పడానికి సిద్ధంగా వుంది.

(అంతరాయం)

సభా సమయం వృదా చేయకూడదు. ఈ సభలో, తెలంగాణా రాష్ట్రంలో ఒక ఎడ్జర్న్‌మెంటు....

(అంతరాయం)

దయచేసి తెలుగుదేశం, బిజెపి సభ్యులు సహకరించండి. ప్రభుత్వం సహాయం చేయడానికి సిద్ధంగా వుంది. మీ ప్రభుత్వ హయాంలో ఏ రోజు అయినా డైరెక్టుగా ఎడ్జర్న్‌మెంటు మోషన్‌ను మీరు తీసుకున్నారా?

(అంతరాయం)

(కాంగ్రెస్, టిడిపి, ప్రతిపక్ష సభ్యులు రైతులను అవమాన పరచిన పోచారం శ్రీనివాసరెడ్డిని బర్తరఫ్ చేయాలని అంటూ నినా దాలు చేశారు.)

11.30 ఉ. పెద్దలు జానారెడ్డిగారు చెప్పిన విధంగా గజ్వేల్‌లో జరిగిన విషయాన్ని మేము కూడా ఖండిస్తున్నాము. దాని గురించి పోలీసులకు కూడా చెప్పడం జరిగింది. దోషులను గుర్తించి శిక్షించే చర్యలు తీసుకుంటారు. జానారెడ్డిగారు విపక్షాలకు చెప్పి సభ జరిగేలా చూడాలని వారిని కూడా మేము కోరుతున్నాము.

మిస్టర్ స్పీకర్: ప్లీజ్ దయచేసి సహకరించండి.

డా. కె.లక్ష్మణ్ (ముషీరాబాద్): మధ్యలో మేము లేమా? మాకు అవకాశం ఇవ్వరా?

మిస్టర్ స్పీకర్: ఒకరి తరువాత ఒకరు మాట్లాడాలంటే సభ్యులందరూ సహకరించాలి.

(అప్పటికే పోడియం వద్దనున్న టిడిపి, బిజెపి పార్టీసభ్యులు సభకు అంతరాయం కలిగించసాగారు.)

అందరూ కూర్చుంటే, సభ సజావుగా సాగితే బిజినెస్ ప్రకారం సభ్యులందరూ మాట్లాడడానికి అవకాశం ఉంటుంది. చర్చకు అభ్యంతరం లేదు.

جناب اکبرالدین اویسی (Sri Akbaruddin Owaisi): اسپیکر صاحب! آپ جانا ریڈی صاحب کو پہلے بھی ایک بار بولنے کا موقع دے چکے ہیں۔ان کو چار بار موقع دیجیے، ہم کو کوئی اعتراض نہیں ہے۔ان سے پہلے ہم سب فلور لیڈرس کو بھی بولنے کا موقع دیجیے۔ ہم کو موقع دے کر پھر اس کے بعد ان کو موقع دیجیے۔

శ్రీ కె. జానారెడ్డి: అధ్యక్షా, నేను బడ్జెట్ గురించి మాట్లాడే సమయంలో ఆ అంశాలను చర్చించాలంటే సమయం ఎక్కువ పడుతుంది. రైతుల ఆత్మహత్యల అంశం పైననే రెండు గంటల సమయం పడుతుంది. బడ్జెట్‌పై మాట్లాడడానికి మరో రెండు

గంటల సమయం అంటే మొత్తం నాలుగు గంటల సమయం అంటే వీలు కాదు. ప్రధానమైన అంశం రైతుల ఆత్మహత్యలు. అది ఆందోళన కలిగించే అంశము. అగ్రికల్చర్ మినిస్టరుగారు ఇచ్చిన ప్రకటన చాలా బాధాకరం .

(ఈ దశలో పోడియం వద్దనున్న టిడిపి సభ్యులు షేమ్ షేమ్ అని నినాదాలు చేశారు.)

వెంటనే మేము ఇచ్చిన అడ్జర్న్‌మెంట్ మోషన్‌ను అంగీకరించి, ఒక గంటసేపు దానిపై చర్చ పూర్తి చేసిన తరువాత బడ్జెట్‌పై చర్చ చేద్దామని కోరుతున్నాను.

(ఈ దశలో పోడియం వద్దనున్న టిడిపి సభ్యులు, బిజెపి సభ్యులు సభకు అంతరాయం కలిగించసాగారు. )

శ్రీ ఇ. రాజేందర్ (ఆర్థిక శాఖ మంత్రి): అధ్యక్షా, ప్రభుత్వం పూర్తి స్థాయిలో చర్చ జరుపడానికి సిద్ధంగా ఉంది. ఏ పార్టీ అయితే తమ అభిప్రాయాలు చెప్పాలని భావిస్తుందో ఆ సభ్యులను ముందుగా కూర్చోమని చెప్పండి. చర్చ చేయడానికి మాకు అభ్యంతరం లేదు. జానారెడ్డిగారు పది సంవత్సరాలు మంత్రిగా పని చేశారు. నేను పది సంవత్సరాలు శాసనసభ్యుడిగా ఉన్నాను. వారు మంత్రిగా ఉన్న సమయంలో ఎప్పుడైనా అడ్జర్న్‌మెంట్ మోషన్‌ను చర్చకు టేకప్ చేసిన సందర్భం ఉందా అని అడుగుతున్నాను. కరెంటు సమస్యల పట్ల పరిష్కారం కావాలనే తపన ఉంటే ముందుగా చర్చించండి. మా ముఖ్యమంత్రి కెసిఆర్‌గారు ఎన్ని గంటలైనా చర్చించడానికి సిద్ధంగా ఉన్నారు. సభకు అంతరాయం కలిగించడం కరెక్ట్ కాదు.

మనం కొత్త రాష్ట్రాన్ని సాధించుకున్నాము. అన్ని రాజకీయ పక్షాలు కలిసి మెలిసి తెలంగాణా రాష్ట్ర పునర్నిర్మాణంలో భాగం పంచుకోవాలని చూస్తుంటే ఈ రోజు సభను ఈ విధంగా అడ్డుకోవడం సమంజసం కాదు. టిడిపి పార్టీ సభ్యులు సభ జరగవద్దని, తెలంగాణా పునర్నిర్మాణం జరగకూడదనే ఉద్దేశ్యంతో సభకు అంతరాయం కలిగిస్తున్నారు. వాళ్ల మూలాలు చంద్రబాబు నాయుడుగారి వద్ద ఉంటే వారు ఇక్కడెలా సహకరిస్తారు. వాళ్లతో జత కలవడం ఏ మేరకు సమంజసం? మీకు నిజాయితీ ఉంటే చెప్పండి. 1984 నుండి 2014వరకు చర్చ చేద్దాము.

(ఈ దశలో పోడియం వద్దనున్న టిడిపి సభ్యులు ఇదేమి రాజ్యం ఇదేమి రాజ్యం, దోపిడి రాజ్యం, దొంగల రాజ్యం అని నినాదాలు చేశారు.)

కరెంటు కష్టాలకు కారణం ఎవరో తేల్చుకుందాం . స్వయంగా రాష్ట్రముఖ్యమంత్రిగారు సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారు. కాబట్టి మీరు కూర్చోండి. దీనిపై చర్చించుకుందాము. మీకు రాజకీయ భవిష్యత్తు ఉండదనే ఆలోచనతో సభను ఈ విధంగా అడ్డుకుంటున్నారు. రేపటి నుండి పెన్షన్స్, కల్యాణ లక్ష్మి స్కీమ్స్ అమలైతే వారికి ప్రజా క్షేత్రంలో చోటు ఉండదని భయపడుతున్నారు. రైతుల పంటకు గిట్టుబాటు ధర రావద్దని కోరుకుంటున్నారు. రేపటి నుండి ఎస్‌సి, ఎస్‌టి, మైనారిటీలకు మేలు జరగకూడదని కోరుకుంటున్నారు. ఇప్పటి వరకు ఈ రాష్ట్రాన్ని కొల్లగొట్టింది చాలు. ఇప్పటికే తెలంగాణ ప్రజల ఉసురు పోసుకున్నారు. ఇప్పటికైనా వాళ్లకు మేలు జరిగే సమయంలో అడ్డుకోవద్దని కోరుకుంటున్నాను. వాళ్లను వెళ్లి వారి వారి సీట్లలో కూర్చోమని చెప్పండి. ఎన్ని గంటలైనా చర్చించుకుందాము.

(ప్రతిపక్ష సభ్యుల నుండి అంతరాయం)

మిస్టర్ స్పీకర్: దయాకర్ రావుగారు మీ పార్టీ సభ్యులను కూర్చోమని చెప్పండి, మీకు మాట్లాడడానికి అవకాశం ఇస్తాను.

శ్రీ ఇ. దయాకర్ రావు : స్పీకర్‌గారు ఫ్లోర్ లీడర్స్ అభిప్రాయం తీసుకొని సభ నడపాలనే ఆలోచన చేస్తున్నారు. హరీష్‌రావుగారు, రాజేందర్‌గారు ఎదురు దాడి చేస్తున్నారు. ఆ సమయంలో స్పీకర్‌గారు మైకు కట్ చేయాలి. పోచారం శ్రీనివాసరెడ్డిగారు రైతులను హేళన చేస్తూ మాట్లాడారు.

(ట్రెజరీ బెంచెస్ నుండి అంతరాయం)

కావాలని దాడిచేస్తే ఎవరూ ఊరుకోరు. ఫ్లోర్ లీడర్స్ అందరూ చేతకాకుండా లేరు. మీరు ఎదురు దాడి చేయడం మానేయండి. అందరికీ అవకాశం ఇవ్వండి. మీరిద్దరే మాట్లాడితే సరిపోదు. పోచారం శ్రీనివాస్‌గారిని సభకు పిలిచి క్షమాపణ చెప్పించమని కోరుతున్నాము.

మిస్టర్ స్పీకర్: బిఎసి నిర్ణయం ప్రకారం ఎజెండాకు సహకరిస్తే సభ సజావుగా జరుగుతుంది.

శ్రీ ఇ. దయాకర్‌రావు: బిఎసిలో క్లియర్‌గా మేము వ్యతిరేకించాము. బిజెపి, ఎమ్ఐఎమ్ పార్టీల వారు కూడా వ్యతిరేకించడం జరిగింది. క్వశ్చన్ అవర్ తరువాత వాయిదా తీర్మానం పెట్టడాన్ని మేము వ్యతిరేకించాము.

మిస్టర్ స్పీకర్: క్వశ్చన్ అవర్ తరువాత .........

శ్రీ ఇ.దయాకర్ రావు: స్పీకర్‌గారు, మంత్రులు అడ్డం పడితే మేము ఎవరికి చెప్పుకోవాలి.

మేము వ్యతిరేకించామని క్లియర్‌గా చెప్పాము. పోచారం శ్రీనివాసరావుగారు రైతుల ఆత్మహత్యల పట్ల హేళనగా మాట్లాడారు.

వారిని సభకు పిలిచి క్షమాపణ చెప్పమనండి. రైతాంగం సమస్యల పట్ల, విద్యుత్ పైన చర్చించడానికి మాకు దమ్ము, ధైర్యం ఉంది. వ్యవసాయ శాఖామాత్యులతో క్షమాపణ చెప్పించి, చర్చ మొదలు పెట్టండి.

మిస్టర్ స్పీకర్ః సభ హుందా తనాన్ని, సభా గౌరవాన్ని కాపాడండి.

శ్రీ ఇ. దయాకర్ రావుః మెదక్ జిల్లాలో చాలా మంది రైతులు చనిపోయారు......

(అంతరాయం)

రైతుల ఆత్మహత్యల పట్ల చర్చకు అనుమతించండి.

శ్రీ టి. హరీష్‌రావుః దయాకర్‌రావుగారు మాట్లాడుతుంటే సభ జరగడానికి మంచి సలహాలు, సూచనలు ఇస్తారని అనుకున్నాను. చర్చ జరుగుతుందని ఆశించాను. సభ జరిగే విషయం మీద మాట్లాడకుండా రైతుల విషయంలో పోచారం శ్రీనివాసరావుగారు మాట్లాడిన దాని గురించి చర్చించాలంటున్నారు. అంటే మేము కూడా చాలా మాట్లాడవలసి ఉంటుంది. బషీర్‌బాగ్ చౌరస్తాలో చంద్రబాబుగారు రైతులను పిట్టలను కాల్చినట్లు కాల్పించడం జరిగింది. రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారంటే వారికి హిస్టీరియా రోగం వచ్చిందని ఆనాడు చంద్రబాబుగారు హేళన చేశారు. మేము సభ జరగాలని కోరుకుంటున్నాము. ఇప్పటికే సమయం 11.45 గంటలు అయింది. బడ్జెట్‌పై చర్చ చేస్తారా లేదా చెప్పండి . ప్రభుత్వం సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉంది. మేము వెనుకకు పోవడం లేదు. ప్రభుత్వం సభ జరపడానికి వచ్చింది. టిడిపి పార్టీ సభను అడ్డుకోవడానికి వచ్చింది. ప్రజలందరూ చూస్తున్నారు. సభలో ప్రజా సమస్యలు చర్చించకుండా రాజకీయాలు చేస్తున్నారు. వీళ్లకు సభ జరగడం ఇష్టం లేదు. వీళ్లు సభ జరగకుండా చూస్తున్నారు. ప్రతి విషయం మీద చర్చ జరగాలని ప్రజలు కోరుకుంటున్నారు.

మీరు ఫైనల్‌గా అప్పీల్ చేయండి. సభా సమయం ఇలా వృధా చేయడం ప్రభుత్వానికి ఇష్టం లేదు. వారికి చివరిసారిగా విజ్ఞప్తి చేస్తున్నాను. దయచేసి సహకరించమని కోరుతున్నాను. వేరే పార్టీల వారికి నష్టం జరగకుండా సభ జరగాలని కోరుకుంటున్నాము. ఒక్క పార్టీ కోసం సభా సమయాన్ని వృధా చేయడం పద్ధతి కాదు. వారిని కూర్చోమనండి. వారిని సహకరించమనండి. తప్పనిసరి పరిస్థితులలో ప్రభుత్వం కఠిన నిర్ణయం తీసుకోవలసి వస్తుంది. మొదటి రోజే అటువంటి పరిస్థితి రాకుండా సహకరించమని చివరిసారిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

(అంతరాయం)

**11.45 ఉ.** (తెలుగుదేశం పార్టీకి చెందిన శాసన సభ్యులు పోడియం వద్దకు వచ్చి సభకు అంతరాయం కలిగించారు)

جناب اکبرالدین اویسی (Sri Akbaruddin Owaisi): اسپیکر صاحب! ہمارے سات ممبرس ہیں۔ بی جے پی والوں سے پہلے ہم کو بولنے کا موقع دیجئے۔

డా.కె. లక్ష్మణ్ : అధ్యక్షా, సభ సజావుగా జరగాలి. రైతుల ఆత్మహత్యలకు సంబంధించి, కొత్తగా ఏర్పడ్డ తెలంగాణా రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఆందోళనలు జరుగుతున్నాయి. విద్యుత్ సంక్షోభం, రైతుల ఆత్మహత్యలకు సంబంధించి పూర్తి స్థాయిలో చర్చ జరగాలనేది భారతీయ జనతా పార్టీ ఉద్దేశ్యం. రైతులు ఆత్మస్థైర్యం కోల్పోయి ఆత్మహత్యలు చేసుకుంటుంటే, బాధ్యత కలిగిన మంత్రి పుండు మీద కారం చల్లినట్లు వ్యవహరిస్తున్నారు. దానికి సంజాయిషీ చెప్పి మిగతా అంశాల పై చర్చకు సిద్ధం అవ్వాలని కోరుతున్నాను. రైతుల ఆత్మహత్యల నివారణ కోసం మా వైపు నుండి మీరు సూచనలు, సలహాలు తీసుకోండి. మొట్టమొదట మంత్రి గారు సంజాయిషీ ఇవ్వాలని కోరుతున్నాను.

SRI AKBARUDDIN OWAISI: Hon'ble Speaker Sir, I would like to bring 2-3 points to your kind notice and also to the notice of the House. The First and foremost is, we had a BAC day-before-yesterday and whatever decisions were taken in the BAC, they were already tabled and circulated.

Sir, my learned friends might have already read/seen it and if they have not read/seen, I would like to read it out. Point No.3 of page 2 reads as, "it was further decided that the notice of the Adjournment Motion if any, will be taken up after the Question Hour". I was also there in the BAC. From my party, I had raised an objection stating that the Adjournment Motions should be taken up before the Question Hour but, later, on the intervention of the Hon'ble Chief Minister and after the Rule position being brought to my notice, I said, it is a practice which have been mentioned but, if everybody agrees that the Adjournment Motion should come after the Question Hour, my party is also ready for it. The reason for that was, we wanted the House to run; we wanted the Business to happen in this House.

I would like to come on record and say without offending anybody that, neither the Congress Party Members nor the TDP Members nor the BJP Members nor any other political party Members have mentioned about the discussion

on power crisis of State of "Telangana' or 'the suicide of farmers" in the BAC. If that would have been mentioned in the BAC and the demand would have been made to the Government or to the Hon'ble Speaker that we will first take up discussion on 'power crisis' and 'suicide of farmers' I am sure the Government would have agreed to that demand. 'Suicide of farmers' and 'power crisis' are the major issues which needs to be discussed. If anybody is serious, they should initiate discussion on this. They should discuss this in the Question Hour. One more point I would like to read from the BAC agenda is, "it was also decided in the BAC that the Question Hour will be strictly upto 11.00 AM everyday and if any subject requires further discussion, it will be taken up as Half -an –Hour discussion". If the Opposition parties feel that both these questions related to 'power' and 'suicide of farmers', are very important, they can be extended as per the decision of the BAC. The Government has come forward and said they are prepared for discussion whether it is today, tomorrow or any time and the Government has said that 'if needed a Statement will also be issued to the House about the Power situation'.

Sir, I am sorry to say that with this agitation one thing which is being conveyed to the people of Telangana is that the Opposition parties are really not interested in discussion about the 'suicide of the farmers' and the 'power crisis' and they are very much interested in creating drama and tamasha. If they are very serious, let the Question Hour be taken up. Why are they running from the Question Hour? Why are they running from the 3rd question, which is about the power crisis? Why are they running from the question which is about farmers? They are running away because they do not have words or any material to speak. If you are strong enough, please come back.

Congress was a major ruling party in the past. It was a responsible party. TDP was also a ruling party, it was a responsible party and today BJP is ruling the nation. It is also a responsible party. I request all the Members to please comeback to your seats. Let the Question Hour be taken up. We will discuss the 'power problem',

Sir, lastly I would like to come on record and say whatever is needed and necessary to run the House, the Government should act upon that and if necessary, the Members disrupting the proceedings of the House may be suspended from the House and the proceedings of the House should be continued. Thank you.

శ్రీ టి. హరీష్‌రావు : అధ్యక్షా, అనేక సార్లు గౌరవ సభ్యులకు విన్నవించడం జరిగింది. తప్పనిసరి పరిస్థితుల్లో ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టవలసి వస్తుంది. తెలుగుదేశం పార్టీ సభ్యుల తీరు చూస్తుంటే, సభలో చర్చ జరగకూడదు అన్నట్లు కనిపిస్తుంది. చర్చ చేపడితే ఎక్కడ వారి బండారం బయట పడుతుందోనని వారి భయం. సభ జరగాలనే ఉద్దేశ్యంతో ఈ తీర్మానాన్ని ప్రవేశపెడుతున్నాను.

## ప్రభుత్వ తీర్మానము

## తెలుగుదేశం పార్టీ శాసన సభ్యుల సస్పెన్షన్ గురించి

Speaker Sir, I beg to move:

"That under Sub-rule (2) of Rule 340 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly, the following Members named by the Hon'ble Speaker be suspended from the service of House for today."

Sri Errabelli Dayakar Rao

Sri A. Gandhi

Sri M. Gopinath

Sri M. Kishan Reddy

Sri R. Krishnaiah

Sri T. Prakash Goud

Sri S. Rajender Reddy

Sri A. Revanth Reddy

Sri G. Saianna

Sri S. Venkata Veeraiah

MR. SPEAKER : Motion moved. The question is :

"That under Sub-rule (2) of Rule 340 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly, the following Members named be suspended from the service of House for today."

Sri Errabelli Dayakar Rao

Sri A. Gandhi

Sri M. Gopinath

Sri M. Kishan Reddy

Sri R. Krishnaiah

Sri T. Prakash Goud

Sri S. Rajender Reddy

Sri A. Revanth Reddy

Sri G. Sayanna

Sri S. Venkata Veeraiah

(PAUSE)

The motion was carried and the Members named are suspended from the service of the House for today.

I request the Members to please leave the House.

(ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి చెందిన శాసనసభ్యులు పోడియం వద్దకు వచ్చి "ఆత్మహత్యలన్నీ ప్రభుత్వ హత్యలే", "రైతులను చంపిన ప్రభుత్వం నశించాలి" అంటూ నినాదాలు చేశారు)

(పోడియం వద్దనున్న తెలుగుదేశం పార్టీకి చెందిన శాసనసభ్యులు "ఇదేమి రాజ్యం, ఇదేమి రాజ్యం, దోపిడి రాజ్యం, దొంగలు రాజ్యం" అంటూ నినాదాలు చేశారు)

MR. SPEAKER: I request the Members to please leave the House.

(The suspended Members were then taken out of the House by the Marshals)

12.00 మ.

(నినాదాల కొనసాగింపు)

(సస్పెండ్ అయిన తెలుగుదేశం పార్టీ సభ్యులను మార్షల్స్ సభ నుండి బయటకు తీసుకెళ్లారు)

MR.SPEAKER: All the questions are postponed.

All the Papers included in the Agenda are deemed to have been laid on the table of the House.

## సభా సమక్షంలో ఉంచబడిన పత్రాలు

(1) A copy of the Telangana (Agricultural Produce and Livestock) Markets (Amendment) Ordinance, 2014 (Telangana Ordinance No. 1 of 2014) as required under Clause 2(a) of Article 213 of the Constitution of India.

(2) A copy of the Letter No. 1/35/2014-B, dated the 25th August, 2014 from the Secretary-General, Rajya Sabha together with a copy in each of the following as required under Rule 363 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly:

(i) The Constitution (One Hundred and Twenty-First Amendment) Bill, 2014 as passed by the Houses of Parliament.

And

The National Judicial Appointments Commission Bill, 2014 as passed by the Houses of Parliament.

(ii) Relevant debates of Lok Sabha and Rajya Sabha.

## సభా సమక్షంలో పెట్టబడిన పత్రం

A copy of the Report on the decisions of the BusinessAdvisory Committee taken at its Meeting held on 5th November, 2014.

Now discussion on Budget. Sri K.Jana Reddy Garu.

## సభా కార్యక్రమము

డా.కె.లక్ష్మణ్ (మైకు లేకుండా): అధ్యక్షా, ఒక నిమిషం మైకు ఇవ్వండి. సభ్యులు అక్బరుద్దీన్ ఓవైసీ గారు మాట్లాడేటప్పుడు మా పార్టీని గురించి చెప్పారు కాబట్టి నేను దానిని క్లారిఫై చేస్తాను. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత చాలా మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. రైతులకు ఆత్మ విశ్వాసం కల్పించే విధంగా చర్చ జరగాలి గాని రైతుల ఆత్మ స్థైర్యం దెబ్బతీసే విధంగా ముఖ్యమంత్రి గారి ప్రసంగం ఉన్నది. మజ్లిస్ పార్టీ సభ్యులు ఆదేశించిన విధంగా వ్యవహరించడం మంచి పద్ధతి కాదు కాబట్టి రైతుల ఆత్మహత్యలకు సంబంధించి వెంటనే సభలో చర్చకు అనుమతివ్వాలి.

శ్రీ టి.హరీశ్‌రావు: అధ్యక్షా, ముందుగా పెద్దలు జానారెడ్డి గారిని బడ్జెట్ మీద మాట్లాడనివ్వండి.

శ్రీ కె. జానారెడ్డి: అధ్యక్షా, మొదట ఈటెల రాజేందర్ గారు మాట్లాడుతూ మేం తెలుగుదేశం పార్టీతో జతకట్టామని చెప్పారు, దానిని వెంటనే విత్‌డ్రా చేసుకోవాలి. మాది జాతీయ పార్టీ. మేం తెలుగుదేశం పార్టీతో ఎప్పుడూ జతకట్టలేదు. గతంలో మేం మీతో జత కట్టాము. ఇప్పుడు మీరు వ్యవహరిస్తున్న తీరు ప్రజలు గమనిస్తున్నారు. నిజానికి MIM పార్టీ సభ్యులు డ్రామాలు చేస్తున్నారు. విద్యుత్తు, రైతు ఆత్మహత్యల గురించి మాట్లాడాలని చెబుతూనే మిగతా పార్టీలన్నీ డ్రామా ఆడుతున్నాయని చెప్పడమంటే నిజంగా వారు ఏ డ్రామా ఆడుతున్నారు అని

అడుగుతున్నాను. సభలోని అన్ని పార్టీలను కోరేదేమిటంటే ఇక ముందు ఏ అంశం గురించి చర్చించాలన్నా అన్ని పార్టీల సభ్యులం కలిసి ఒకరికొకరం సహకరించుకునే విధంగా, వారి అభిప్రాయాలు చెప్పే విధంగా ఉండాలి కాని ఇతర పార్టీల సభ్యులను కించపరచుకునే విధంగా ఉండటం సమంజసం కాదని వారికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఏదైనా ప్రజా ప్రయోజనం ఉన్న అంశం ఒకవేళ అవసరమైతే దానిని చర్చ కింద టేకప్ చేసుకుందామని ముఖ్యమంత్రి గారు చెప్పారని అక్బరుద్దీన్ గారు అన్నారు. ఆ విధంగా ఒప్పుకున్న ప్రకారమే ప్రస్తుత అంశాన్ని చర్చ కింద టేకప్ చేయాలని కోరుతున్నాను. ఇవ్వాళ సభలో తెలుగుదేశం పార్టీ సభ్యులు మొదటి ప్రశ్న విద్యుచ్ఛక్తికి సంబంధించినది కాబట్టి అడ్డుకోవడానికి ప్రయత్నం చేశారు. విద్యుచ్ఛక్తి, రైతుల ఆత్మహత్యలకు సంబంధించి చర్చ చేపడితే మన తెలంగాణ రాష్ట్రానికి రావలసిన విద్యుచ్ఛక్తి వాటా మొదలైనవన్నీ చర్చించుకుంటే మనం సాధించుకోవలసినవి కూడా సాధించుకోవచ్చు, తద్వారా ప్రజలు కూడా హర్షిస్తారు. అదే విధంగా సభ్యులు అక్బరుద్దీన్ ఓవైసీ గారు మాట్లాడుతూ మమ్మల్ని డ్రామా అన్నారు, దానిని వారు విత్‌డ్రా చేసుకోవాలని కోరుతున్నాను.

అదే విధంగా తొలి బడ్జెట్ సమావేశం సందర్భంగా పరస్పరం సంయమనం పాటించకుండా తెలుగుదేశం పార్టీ సభ్యులను సస్పెండ్ చేయడం చాలా బాధాకరమైన విషయం కాబట్టి మరొక్కసారి పునరాలోచించి సంబంధిత సభ్యులను పిలిపించి చర్చకు సమయం కేటాయించుకొని మనందరం చర్చలో పాల్గొని ముందుకు సాగుదామని మీకందరికీ మనవి చేస్తున్నాను.

جناب اکبرالدین اویسی (Sri Akbaruddin Owaisi): اسپیکر صاحب! لیڈر آف اپوزیشن جانا ریڈی صاحب کو میرے جملہ سے بڑی تکلیف ہوئی جو میں نے کہا کہ یہ لوگ ڈرامہ کر رہے ہیں۔ اگر میرے جملے سے تکلیف ہوئی اور میرا جملہ اگر غلط ہے تو کیا Question Hour کے وقت کو ضائع کر کے میرے الزام کو انہوں نے صحیح ثابت نہیں کیا؟ اگر واقعی میں یہ کسانوں کی خودکشی کے مسئلہ پر سنجیدہ ہیں یا اگر power crisis کے مسئلہ پر سنجیدہ ہیں تو Question Hour میں دو اہم سوالات ہیں اور ایک اور سوال اقلیتی اسکالرشپس کا ہے۔ تو یہ لوگ نہ مسلمانوں کے اسکالرشپس کے بارے میں سنجیدہ ہیں، نہ کسانوں کی خودکشی پر سنجیدہ ہیں اور نہ برقی قلت پر۔ میرا الزام اس بات سے ثابت ہو گیا کہ انہوں نے Question Hour کے وقت کو ضائع کیا اور اس ہاؤز کو ضائع کیا۔ میں پھر سے کہتا ہوں کہ یہ لوگ کچھ بھی سنجیدہ نہیں ہیں۔ اگر سنجیدہ ہیں تو بحث کریں، مباحثہ کریں، حکومت کو بے نقاب کریں، ان کی غلطیوں کو اجاگر کریں عوام کے سامنے لائیں کہ حکومت کس طرح ناکام ہوئی، لیکن وہ نہیں کرتے، صرف گڑبڑ کر کے وقت ضائع کرنا، یہ ثابت کرتا ہے کہ یہ ڈرامہ ہے اور وقت کی خرابی ہے۔ میں نے پہلے بھی کہا اور ابھی بھی کہہ رہا ہوں کہ آپ اس اسمبلی کے سیشن کو چلنے دیجئے، وقت کو ضائع نہ کیجئے، وقت کا صحیح استعمال کرتے ہوئے پریشان حال کسانوں کی خوش حالی کے لئے اور ان کی خودکشی کو روکنے کے لئے موثر تجاویز اور اپنے تجربے بیان کریں تو بہتر ہوگا۔ برقی قلت کو کس طرح سے deal کیا جاتا ہے، اس پر مشورے اور suggestions دیجئے، صرف گڑبڑ کرنا، یہ مسئلہ کا حل نہیں ہے۔ میں پھر سے گزارش کروں گا کہ آپ بحث کیجئے اور میں اپنی طرف سے اسپیکر صاحب سے بھی گزارش کروں گا کہ آپ پیر کے دن یا اس اسمبلی کے بعد پھر سے بی اے سی بلائیے اور بی اے سی میں آپ decide کیجئے کہ آپ برقی کے مسئلہ پر کب discussion لائیں گے، کسانوں کی خودکشی پر Short Discussion ہو یا 304 ہو، وہ کب لائیں گے۔ ہم چاہتے ہیں کہ مسائل پر بحث ہو۔ ایم آئی ایم کسانوں کی خودکشی کے مسئلہ پر سنجیدہ ہے، اسکالرشپس کے مسئلہ پر سنجیدہ ہے اور تلنگانہ کے ہر مسئلہ پر سنجیدہ ہے۔ اس حقیقت کو ہمیں نہیں بھولنا چاہئے کہ ایک نئی ریاست وجود میں آئی ہے۔ جس طریقہ سے سب نے مل کر تلنگانہ کو حاصل کیا، اسی طریقہ سے سب کو مل کر ایک سنہرا تلنگانہ بنانا ہوگا، سب مل کر ہی یہ بنا سکتے ہیں۔ لیکن صرف سیاسی فائدے کے لئے حکومت پر تنقید کرنا، اس سے تلنگانہ پچھڑ جائے گا۔ تو سب سیاسی پارٹیوں سے میری درخواست ہے کہ تلنگانہ کی خوش حالی اور ترقی کے لئے ساری سیاسی پارٹیوں کو ایک ہو کر لڑنا ہوگا اور تلنگانہ کی خوش حالی، ترقی اور اس کے اچھے نام کے لئے اور اس کو اول ریاست بنانے کے لئے ہم سب کو آگے بڑھ کر حکومت کا تعاون کرنا ہوگا۔ اگر ہم ان کی غلطیوں پر تنقید کرتے ہوئے اور ان کی اچھائیوں کی تائید کرتے ہوئے ان کا تعاون کریں گے تو تلنگانہ اچھا بنے گا۔ میری یہی سارے لوگوں سے درخواست ہے۔

**12.15 మ.** మిస్టర్ స్పీకర్: గౌరవ ముఖ్యమంత్రి గారూ.

శ్రీ కె. చంద్రశేఖర్ రావు: అధ్యక్షా, మొట్టమొదట ఇష్యూ వచ్చినప్పుడు నేను సభకు తమరి ద్వారా మనవి చేసినప్పుడు పెద్దలు జానారెడ్డి గారు సభలో లేరు. We are ready for discussion on all the issues. రైతుల ఆత్మహత్యలు, విద్యుచ్ఛక్తికి సంబంధించి సభ ఎన్ని రోజులు జరుపుకోవడానికైనా అభ్యంతరం లేదని బి.ఏ.సిలో చెప్పాను, ఇప్పుడు కూడా చెబుతున్నాను. మనకున్న ఆనవాయితీ ప్రకారం రాష్ట్ర బడ్జెట్‌ను మనకు ఉండే సమయంలో బడ్జెట్‌ను పాస్ చేసుకోవడం మన రాజ్యాంగపరమైన విధి కాబట్టి రెండు, మూడు రోజులలోపల ఆర్థిక మంత్రి రిప్లై పూర్తి చేసిన తరువాత ప్రతిపక్ష సభ్యులు లేవనెత్తిన అంశాన్ని టేకప్ చేద్దామని అనుకున్నాం. అంతే కాకుండా బి.ఏ.సిలో నేను చెప్పిన ప్రకారం అత్యవసరమైనది, ప్రాధాన్యత కల్గిన అంశమని అనుకుంటే బడ్జెట్‌పైన చర్చ జరుగుతున్నప్పటికీ ఆ అంశాన్ని కూడా టేకప్ చేయడానికి మేం సిద్ధంగా ఉన్నాం. If the government is not ready for discussion, the Members can agitate. ప్రతిపక్ష సభ్యులు లేవనెత్తిన సమస్య గురించి చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని నేను సభానాయకునిగా చెప్పినప్పటికీ వారు సభను సజావుగా సాగనివ్వొద్దనే ఉద్దేశంతో వచ్చారు.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క (మధిర) (మైకు లేకుండా): ఎప్పుడు టేకప్ చేస్తారో చెప్పండి.

SRI K.CHANDRASHEKAR RAO: Sir, he must have patience. ఇంత ఆత్రుత పనికిరాదు.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క (మైకు లేకుండా): ఎప్పుడు టేకప్ చేస్తారో చెప్పండి.

SRI K.CHANDRASHEKAR RAO: I am making the things very clear. He must have the patience to hear me. Mr. Mallu Batti Vikramarka - please hear me. Let me complete. There is an issue. We are also feeling painful. Some Members are suspended which we don't desire. రైతు ఆత్మహత్యల విషయంలో మాకు కూడా బాధ ఉన్నది. మేం కూడా సభ సజావుగా జరగాలని కోరుకుంటున్నాం. Mr.Mallu Bhatti Vikramarka - there is a limit. You can't disrupt me like this. నేను ఒకటే మాట చెబుతున్నాను. The matter is very important. We are ready to take-up the matter and discuss. మ్యాండేటరీ బిజినెస్ జరుగుతున్నది. మనం బి.ఏ.సిలో అనుకున్న ప్రకారం కచ్చితంగా క్వశ్చన్ అవర్ జరగాలి. దాని తరువాత వాయిదా తీర్మానాలు ఇవ్వండి. గతంలో చాలా సందర్భాలలో నేను విన్నదేమిటంటే మా ఎమ్మెల్యే గారు మూడు సంవత్సరాల నుంచి ఒక్కసారి కూడా సభలో మాట్లాడలేదని అనుకుంటున్నారు. అందువల్ల సభలో ప్రతి సభ్యునికి మాట్లాడే అవకాశం వచ్చే విధంగా ఒక ప్రత్యేకమైన సంప్రదాయాన్ని పెట్టుకుందామని బి.ఏ.సిలో నిర్ణయించుకున్నాం. ఆ ప్రకారంగా క్వశ్చన్ అవర్ పూర్తి అయిన తరువాత ఒకరోజు పిటిషన్‌లను టేకప్ చేస్తారు, ఇంకొక రోజేమో జీరో అవర్ టేకప్ చేస్తారు.

పెద్దలు జానారెడ్డి గారు మాట్లాడుతూ శాసనసభ ప్రారంభమైన మొదటిరోజే తెలుగుదేశం పార్టీ సభ్యులను సస్పెండ్ చేయడం బాధాకరమన్నారు. సమావేశాలు మొదలైన మొదటిరోజు మొదటి ప్రశ్నకే ముఖ్యమంత్రిగా నేను సమాధానం చెబుతుంటే అడ్డుకోవడం ఎంతవరకు సమంజసం? ఇప్పటికే రెండు గంటలకు పైగా సభా సమయం వృథా అయింది. ప్రభుత్వం తరఫున ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినప్పటికీ తెలుగుదేశం పార్టీ సభ్యులు అంతరాయం కొనసాగించినందువల్లనే ప్రభుత్వం వారిని సస్పెండ్ చేయడం జరిగింది. We are ready for debate and discussion. రైతుల ఆత్మహత్యలు, విద్యుచ్ఛక్తి వంటివి చాలా ప్రాధాన్యత కలిగిన అంశాలు కాబట్టి మేం చర్చకు సిద్ధంగా ఉన్నాం.

ఇవ్వాళ తెలుగుదేశం పార్టీ సభ్యులు సభకు అంతరాయం కలిగించడానికి కారణం మొదటి ప్రశ్నే వారిని ఇరకాటంలో పెట్టే ప్రశ్న. అవశేషాంధ్రప్రదేశ్‌నుంచి మనకు రావలసిన 1186 మెగావాట్ల విద్యుచ్ఛక్తి వాటా మనకు రావడం లేదనే వాస్తవాలు బయటకు వస్తాయని వారు సభకు ఆటంకం కలిగించారు. ఇక గత్యంతరం లేని పరిస్థితులలో వారిని సభ నుంచి సస్పెండ్ చేయడం జరిగింది. మాకు ఎటువంటి చెడు ఉద్దేశాలు లేవు. You are most welcome. ఏం మాట్లాడుకుందామో చెప్పండి. We are ready to sit even in the evenings also. We are welcoming the Opposition to discuss. It is not that the Government is not prepared for discussion. We are prepared for discussion.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క (మైకు లేకుండా): చర్చ ఎప్పుడు టేకప్ చేస్తారో చెప్పండి.

శ్రీ కె. చంద్రశేఖర్ రావు: అధ్యక్షా, నేను స్పష్టమైన తెలుగు భాషలోనే మాట్లాడాను. వారికి అర్థం కాలేదా?

శ్రీ మల్లు భట్టి విక్రమార్క (మైకు లేకుండా): అధ్యక్షా, అర్థమైంది కానీ ఎప్పుడు టేకప్ చేస్తారన్నది క్లారిటీ ఇవ్వాలి. ఒక నిమిషం మైకు ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్: మీ పార్టీ తరఫున బడ్జెట్ గురించి మీరు మాట్లాడాలనుకుంటే మాట్లాడండి.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క (మైకు లేకుండా): అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి నా గురించి మాట్లాడారు. నేను సమాధానం చెప్పడానికి నాకు మైకు ఇవ్వండి............

MR.SPEAKER: Now, discussion on Budget. బడ్జెట్‌మీద చర్చ మొదలు పెట్టాలని జానారెడ్డిగారిని కోరుతున్నాను.

శ్రీ కె. జానారెడ్డి: అధ్యక్షా, గౌరవ సభ్యులు ఒక నిమిషం మైకు ఇవ్వాలని రిక్వెస్ట్ చేస్తున్నారు కాబట్టి ఒక నిమిషం అవకాశమివ్వండి.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్: బిజినెస్ నడవడానికి సహకరించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కె. చంద్రశేఖర్ రావు: అధ్యక్షా, అక్బరుద్దీన్ ఓవైసీ గారు మాట్లాడుతూ ఒక మాట అంటే మమ్మల్ని అలా అంటాడా అని తప్పు పట్టారు. నేను సభా నాయకునిగా, రాష్ట్ర ముఖ్యమంత్రిగా చాలా స్పష్టంగా రైతు ఆత్మహత్యలు, విద్యుచ్ఛక్తికి సంబంధించిన చర్చ టేకప్ చేస్తామని చెప్పినప్పటికీ ప్రతిపక్షసభ్యులు కవ్వించి పంచాయితీ పెట్టుకోవాలనుకుంటున్నారు. దీనిని వారి విజ్ఞతకు వదిలేస్తాను.

( శ్రీ మల్లు భట్టి విక్రమార్క నుంచి అంతరాయం )

మిస్టర్ స్పీకర్: బి.ఏ.సిలో మీరు లేరు. మీ పార్టీ తరఫున సభ్యులు జానారెడ్డి గారు వచ్చారు.

శ్రీ కె. జానారెడ్డి: అధ్యక్షా, రైతు ఆత్మహత్యలు, విద్యుచ్ఛక్తికి సంబంధించిన అంశం చాలా ప్రాముఖ్యత కలిగిన అంశమని గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పినందుకు నేను చాలా సంతోషిస్తున్నాను. కానీ ఆ చర్చ ఎప్పుడు టేకప్ చేస్తారు?

శ్రీ కె. చంద్రశేఖర్ రావు: అధ్యక్షా, నేను నా అప్పీల్‌లో చాలా స్పష్టంగా చెప్పాను. మనం మన రాజ్యాంగబద్ధ విధులను నిర్వహించాలి కాబట్టి ముందు బడ్జెట్‌పై చర్చ ముగించుకొని తరువాత సంబంధిత అంశాన్ని టేకప్ చేసుకోవడానికి మాకు ఎటువంటి అభ్యంతరం లేదు. మీరు ఇప్పుడు తేనీటి విరామానికి సమయం ఇచ్చి మీ చేంబర్‌కు అన్ని పార్టీల సభ్యులను పిలిపించి చర్చించుకుని ఒక తేదీని ఖరారు చేసుకుంటే బాగుంటుంది.

MR.SPEAKER: Now tea-break for 15 minutes.

(The House then adjourned at 12.25 P.M)

1.15 మ. (The House re-assembled at 1.21 P.M of the Clock of the House and the Hon'ble Speaker was in the Chair.)

MR. SPEAKER: Now, General Discussion on Budget. Sri Jana Reddy garu.

శ్రీ కె .జనారెడ్డి:- అధ్యక్షా తెలంగాణా ప్రజల ఆకాంక్షలు బలమైనవి .

డా. కె. లక్ష్మణ్:- అధ్యక్షా, ఉదయం నుంచి కూడా మేము చాలా స్పష్టంగా సభ నడవాలని కోరుతున్నాము. రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు . ఇందులో బేషజాలు అవసరం లేదు . ఉదయం ఎడ్జర్నమెంటు మోషన్ మీద పట్టుపట్టడం వాస్తవం కాదు. చర్చ వచ్చింది, వారు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఆత్మవిశ్వాసం, ధైర్యం కల్పించాలి . సభ జరగడానికి సిద్ధంగా వుంది. సభ ప్రక్కదారి పట్టకుండా వుండాలి. మాకు అభ్యంతరం లేదు ..

శ్రీ టి .హరీష్‌రావు:- బి.ఎ.సిలో క్లారిఫై చేశాను అధ్యక్షా . వ్యవసాయశాఖ మంత్రి రైతుల పట్ల చాలా శ్రద్ధ కలిగిన వ్యక్తి . 45 సంవత్సరాలుగా రాజకీయాలలో వున్న వ్యక్తి . అనేక పర్యాయాలు అనేక హోదాల్లో పని చేశారు. మినిష్టరుగా పని చేస్తున్నారు. పొద్దున నాకు ఈ విషయం గురించి చెప్పారు. టోటల్ మిస్టేక్. క్లారిఫై చేశాను అని చెప్పారు. కొన్ని సందర్భాలలో సమస్యలు గురించి చెప్పాను . పని కట్టుకుని కొన్ని వార్తాపత్రికలు ప్రచారం చేశాయి.

శ్రీ భట్టి విక్రమార్క:- బి.ఎ.సి లో తీసుకున్న నిర్ణయాలను సభలో పెట్టమని చెప్పండి?

డా. కె. లక్ష్మణ్:- ముఖ్యమంత్రిగారు చాలా హుందాగా చెప్పిన తరువాత నేను ఏమి అంటున్నాను అంటే, మిగతా సభ్యులను సస్పెండు చేశారు. సభలో కన్‌ఫ్యూజన్‌గా వుంది. రైతుల్లో గందరగోళాన్ని తొలగించాలి . సస్పెండు కాబట్టి వారిని తిరిగి సభకు రప్పించండి. The issue will be closed ముఖ్యమంత్రిగారు క్యాటగరికల్‌గా చెప్పారు . వారు కూడా చర్చలో, బడ్జెట్‌లో పార్టిసిపేట్ చేస్తే బాగుంటుంది . ఈ తెలంగాణా నిర్మాణం కోసం, బంగారు తెలంగాణా కోసం డెసిషన్ తీసుకోండి . అది మంచి పద్ధతి .

శ్రీ కె . చంద్రశేఖరరావు :- మాకు అభ్యంతరం లేదు.. వారు మట్లాడుతూ వ్యవసాయ శాఖ మంతి వచ్చి క్షమాపణ చెప్పితే తప్ప సభను నడవనీయం అని అన్నారు . అధ్యక్షా నేను ఇంకొక విషయం చెప్పాను. మీరు భాధ్యత తీసుకోండి. సంతోషం . కాని వారు ప్రోగ్రామ్ ప్రకారం జరగనీయడం లేదు . ఫస్టు క్వశ్చన్ కూడా ఆన్సర్ కాలేదు. సభను నడిపే బాధ్యత ప్రభుత్వంపై వుంది . గజ్వేల్, నా నియోజకవర్గానికి పోయి రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని తెలుగుదేశం సభ్యులు అన్నారు. జీవన్‌రెడ్డిగారికి రెక్వెస్టు చేశాము. ఇనిషియేట్ చేయాలని చెప్పాము. It is totally mis-quote. It is out of context mention.

Definitely I assure the Hon'ble Members and I assure the House as well that the Agriculture Minister will clarify his stand.

శ్రీ భట్టి విక్రమార్క :- అధ్యక్షా, ...........బిఎసిలో నిర్ణయాలు సభ దృష్టికి తీసుకురావాలి .....సభకు చెప్పాలి. ఏవొన్సు చేయండి?

శ్రీ కె. చంద్రశేఖరరావు:- స్పీకర్‌గారిని డిక్టేటు చేయకూడదు. భట్టి విక్రమార్కగారు నేను డిస్‌ప్యూట్ చేయడం లేదు. అందరు కలిసి నిర్ణయానికి వచ్చాము. సభ దృష్టికి రావలసిన అవసరం వుంది . చెప్పడానికి అభ్యంతరం లేదు.

MR. SPEAKER: They will be circulated.

(Interruption)

SRI K. CHANDRASEKHAR RAO: The Hon'ble Speaker has already said that it would be circulated to the Members.

MR. SPEAKER:

శ్రీ జి. కిషన్‌రెడ్డి(అంబర్‌పేట్):- Floor leaders meeting పిలిచారు . సభకు చెప్పాలి కదా?

శ్రీ కె. జనారెడ్డి:- అధ్యక్షా, ఇప్పుడు బిఏసిలో చర్చ జరిగింది. ముందు బడ్జెట్ మీద చర్చించాలని నిర్ణయం తెలియచేశారు. ఆ విధంగా అనుకుని సభ మొదలు పెట్టుకుంటున్నము. అని నా భావన. దీనికి అభ్యంతరం ఎమివుంది? సర్క్యులేట్ చేయండి.

1.30 మ. స్పీకర్ గారిని అదే చెప్పమంటున్నాను. That is good for the entire House.

మిస్టర్ స్పీకర్: బిఏసిలోని నిర్ణయాలను ఇమ్మీడియట్‌గా సర్క్యులేట్ చేయడం జరుగుతుంది.

శ్రీ కె. చంద్రశేఖర్ రావు: మేము ఒకటే రెక్వెస్ట్ చేశాము. తెలంగాణా కొత్త రాష్ట్రం . కొత్త శాసనసభలో బడ్జెట్ సమావేశాల తొలి రోజు సమావేశం మొదలు అయింది. జానారెడ్డిగారు పెద్దలు, అనుభవజ్ఞులు కాబట్టి మీరు బడ్జెట్ మీద చర్చ ప్రారంభించి ఒక ఐదు నిమిషాలు మాట్లాడండి. రాజ్యాంగం ప్రకారం బడ్జెట్ పాస్ చేసుకునే బాధ్యత సభ మీద ఉంది. రైతుల ఆత్మహత్యలు, పవర్ సమస్యలపై సోమవారం మధ్యాహ్నం 4.00 గంటల నుండి ఎంతసేపైనా చర్చించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. దయచేసి ఒక సత్‌సంప్రదాయాన్ని నిలబెట్టాలి. ఆ విధంగా సభలో ఉన్న మిత్రులందరూ సహకరించాలని కోరుతున్నాను.

SRI AKBARUDDIN OWAISI: Hon'ble Speaker Sir, what I would like to know from your kind self is, whether any Adjournment motion from any political party was given to the Hon'ble Speaker or not? If that has been given, the House wants to know whether those Adjournment Motions have been allowed or disallowed. Without mentioning that, we are going on with the Budget discussion. It is the responsibility of the Chair as well as all of us to know whether those Adjournment Motions have been allowed or disallowed. That has to be spoken first. Please spell out whether the Adjournment Motions have been allowed or disallowed. The Hon'ble Speaker had said that after the Question Hour, the Adjournment Motions will be allowed or disallowed. So, first that needs to be spelled out.

డా.కె. లక్ష్మణ్: అధ్యక్షా, ఏ పార్టీ, ఏ విషయం మీద అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చిందో అది మీరు సభలో చదవాలి. అడ్జర్న్‌మెంట్ మోషన్ అలౌ చేస్తే దాని మీద చర్చ చేపట్టండి. అడ్జర్న్‌మెంట్ మోషన్‌ను డిజెలౌ చేస్తే ఆ విషయం చెప్పండి. వాటి గురించి చెప్పకుండా ముందుకు పోవడం మంచి పద్ధతి కాదు.

MR.SPEAKER : All the Adjournment Motions given notice of by Sri Jana Reddy garu, Sri E.Dayakar Rao, Sri K. Laxman, Sri R. Ravindra Kumar, Sri Sunnam Rajaiah regarding 'the suicides committed by farmers' are disallowed.

## 2014-2015 సంవత్సరానికి వార్షిక ఆదాయ- వ్యయ పట్టిక (బడ్జెట్) పై చర్చ (మొదటి రోజు)

శ్రీ కె. జానారెడ్డి: అధ్యక్షా, తెలంగాణ ప్రజల బలీయమైన ఆకాంక్ష 60 సంవత్సరముల ఉద్యమాలు , ఆందోళనలు మరియు పోరాటాల ఫలితంగా అనేక అంశాల ప్రాతిపదికన తెలంగాణ రాష్ట్రం ఏర్పడడం జరిగింది . ప్రజలందరూ సంతోషించారు. ప్రజలందరి ఆకాంక్షగా ఈ నూతన తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది. మనం రాష్ట్రంలో నూతన శాసన సభను ఏర్పాటు చేసుకున్న సందర్భంలో తొలి బడ్జెటు ప్రసంగంలో నేను మాట్లాడడం చాలా సంతోషంగా ఉంది.

ప్రత్యేకంగా ఈ తెలంగాణ రాష్ట్రం ఏర్పడడానికి 60 సంవత్సరములుగా అనేక ఉద్యమాలు చేశాము. ఆ పోరాటాల ఫలితంగా తెలంగాణా ప్రజలకు శ్రీమతి సోనియా గాంధీ గారు అందించిన కానుక ఇది. ఎన్ని అవంతారాలు, అవరోధాలు వచ్చినప్పటికి వెనుకడుగు వేయకుండా ధైర్యంగా పార్లమెంటు సాక్షిగా, యుద్ధ వాతావరణం సృష్టిస్తున్న తరుణంలో, అక్కడ పార్లమెంటులో ఏమి జరుగుతున్నదోననే భావన ఏర్పడిన సందర్భంలో, అటువంటి ప్రమాద పరిస్థితులు ఉన్నటువంటి తరుణంలో ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడానికి, తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చడానికి శ్రీమతి సోనియాగాంధీ గారు, అధిష్ఠాన వర్గం, కాంగ్రెస్ పార్టీ తీసుకున్న నిర్ణయం ప్రకారం తెలంగాణా రాష్ట్రం ఏర్పడింది. అందుకు నా తరపున తెలంగాణ ప్రజల తరపున వారికి నా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను . అంతేకాదు ప్రజలందరికీ అభినందనలు తెలియ చేయవలసిన అవసరం ఉన్నదని నేను భావిస్తున్నాను. అధ్యక్షా, కాంగ్రెస్ పార్టీకి రాష్ట్ర వ్యాప్తంగా వ్యతిరేకంగా పవనాలు వీస్తున్నప్పటికీ, ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడానికి, చేసిన కృషికి కృతజ్ఞత అనేది అతి ముఖ్యమైన విషయం . అందుకు ఈ తెలంగాణ ప్రజల తరుపున, ఈ సభ తరుపున ధన్యవాదములు తెలియజేస్తున్నాను .

అదేవిధంగా నూతనంగా ఏర్పడిన ప్రభుత్వానికి నా శుభాకాంక్షలు. ఇదే సందర్భంలో ఒక తీవ్రమైన , భాదాకరమైన విషయాన్ని తెలియజేస్తున్నాను. అనేక అవమానాలకు, అవరోధాలకు కాంగ్రెసు పార్టీ ఎదురొడ్డి పార్టీని పణంగా పెట్టి తెలంగాణా రాష్ట్రం ఏర్పాటు చేసిన తరుణంలో ఈరోజు మీరందరు ప్రత్యక్షసాక్షులుగా చూస్తున్నటువంటి పరిస్థితులను వివరిస్తాను. మా పార్టీ నుండి ఎన్నికైన శాసన సభ్యులు రాజ్యంగ విరుద్దంగా, చట్ట విరుద్దంగా ఈ శాసనసభలో పార్టీ ఫిరాయింపుల చట్టాన్ని వ్యతిరేకించి ప్రభుత్వ పార్టీలోకి వెళ్లడమనేది చాలా విచారకమైన విషయం, చాలా భాదాకరం. అధ్యక్షా, ఒకవేళ దీనిని ఎవరు ప్రోత్సహించినా తప్పే అవుతుంది. అది అప్రజాస్వామికం. ఇదంతా ప్రజలు గమనిస్తున్నారు, అర్థం చేసుకుంటున్నారు . ఈ రోజు వారంతా కాంగ్రెసు పార్టీ హయాంలో కూడా ఆ విధంగా జరిగిందని అంటున్నారు. దానిని ఆ రోజున నేను ఇంటర్నల్‌గా వ్యతిరేకించాను. నేను ఆ విధంగా విభేదించిన విషయాన్ని గుర్తు చేస్తున్నాను.

(అంతరాయం)

నూతన రాష్ట్రంలో నూతన ఒరవడిని సృష్టించి ప్రజాస్వామ్యబద్ధంగా నీతి వంతంగా పారదర్శకంగా పరస్పర సహకారంతో పనిచేస్తూ తెలంగాణా రాష్ట్రంలో అభివృద్ధిని సాధించాలని మీరు అంటున్నారు. అటువంటి మీరు ఇలా చేయడం మీకు నైతికత అవుతుందా? ఇది ప్రజాస్వామ్యబద్ధమా? మీ (గౌరవ సభాపతి) సాక్షిగా సభలో ప్రతిపక్షం వైపు నుండి అధికారపక్షం వైపుకు వెళ్లి కూర్చున్నారు. అంతకంటే మీకు ఏమి సాక్ష్యం కావాలి? ఇటువంటివాటిని ఎవరు ప్రోత్సహించినా సరైంది కాదని తెలియ చేస్తున్నాను. ఈ సభనుండి ఒక నూతన ఒరవడిని సృష్టించి ప్రజాస్వామ్యానికి ప్రతీకలుగా నిలుద్దామని విజ్ఞప్తి చేస్తున్నాను. అందుకోసం తెలంగాణా ప్రభుత్వంలో ఒక నూతన ఒరవడిని సాధించాలని కోరుతున్నాను.

తెలంగాణా రాష్ట్ర ఏర్పాటు విషయంలో నేను అగ్రభాగాన నిలబడి, ఆ ప్రాంత నాయకులను ఎదిరించి, అధిష్టానానికి నచ్చచెప్పడం జరిగింది. ఆ విధంగా తెలంగాణా రాష్ట్రం ఏర్పడడానికి మేము అగ్రభాగాన నిలబడకపోతే తెలంగాణా రాష్ట్రం ఏర్పాటు అయ్యేది కాదని అందరూ గమనించాలి. అధ్యక్షా, ఏది ఏమైనా ఈ నూతన ఒరవడిని సృష్టించి మీ సాక్షిగా, పార్లమెంట్ సాక్షిగా తెలంగాణా రాష్ట్రం ఏర్పాటు చేస్తే తెలంగాణా సభలో తెలంగాణా సాక్షిగా అనైతిక, అప్రజాస్వామిక విధానం, రాజ్యాంగ ఉల్లంఘన జరగకూడదని, ఈ విషయానికి సంబంధించి తమరి (గౌరవ సభాపతి) తీర్పుకొరకు ఎదురు చూస్తున్నాను. ఈ విషయంలో సాధ్యమైనంత త్వరగా తీర్పు ఇవ్వాలని కోరుతున్నాను. నా ప్రసంగాన్ని మరల సోమవారం కంటిన్యూ చేస్తానని తెలియ చేస్తున్నాను.

The House is adjourned to meet again at 10.00 AM on Monday, the 10th day of November, 2014.

(The House then adjourned at 1.43 PM to meet again at 10.00 AM on Monday, the 10th day of November, 2014.)

“Published under Rule 310 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly and printed at the Assembly Press, Public Gardens, Hyderabad.”